**పత్రికా ప్రకటన** **తేది.03.08.2017.**

# నగర భహిష్కరణలో ఉండి గంజాయి అమ్ముతున్న పాత నేరస్తుని అరెస్టు మరియు గంజాయి బ్యాచ్ వారికి కౌన్సిలింగ్

విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై ది.03.08.2017న నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో అల్లర్లు, దోపిడీలు, హత్యలు, బెదిరింపులు, కిడ్నాప్, కొట్లాటలు, తదితర వివిధ చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడి, సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే సంఘవిద్రోహశక్తులపై గట్టి నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్రమంలో భాగంగా నగరంలో వివిధ పోలీస్‌స్టేషన్‌లలో గంజాయికి బ్యాచ్ వారికి ఆయా పోలీస్‌స్టేషన్ పరిధిల్లో కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహించడం జరిగింది.

ఈ కౌన్సిలింగ్ ప్రక్రియలో భాంగంగా ది.02.08.2017వ తేదిన నున్న పోలీస్‌స్టేషన్ పరిధిలో గల వాంబే కాలనీ డిస్ని లాండ్ వద్ద, నున్న పోలీసుస్టేషన్ నందు రౌడీ షీటర్ అయిన మటమర్తి దుర్గా శివ ప్రసాద్ అలియాస్ కోతల శివ అను వ్యక్తి నగర భహిష్కరణలో ఉండి మరియు గంజాయి కలిగి ఉండగా నున్న పోలీసు వారు అతనిని అదుపులోనికి తీసుకుని అతని వద్దనుండి 1కేజి 200 గ్రాములు గంజాయిని స్వాధీనము చేసుకుని, అతని పై ఎన్.డి.పి.ఎస్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి అరెస్టు చేయడంజరిగింది.

రౌడీ షీటర్ అయిన మటపర్తి దుర్గా శివ ప్రసాద్ అలియాస్ కోతల శివ పై విజయవాడ సిటీ నందు హత్య, హత్యాయత్యం కేసులతో కలిసి సుమారు 20 కేసులు కలవు. గంజాయికి బాగా అలవాటుపడిన బ్లేడ్ బ్యాచ్‌కి చెందిన వ్యక్తి, ఇతను బ్లేడ్‌లతో మరియు ఇతర ఆయుధాలతో ప్రజలను భయపెట్టి వారి వద్ద నుండి వస్తువులు బలవంతంగా లాక్కొనటం, ఎదురు తిరిగిన వారిని గాయపర్చటం వంటి నేరాలు చేస్తుంటాడు. ఇతని నడవడిక బాగోలేనందున మరియు ఇతని కదలికలు ప్రజల శాంతి భద్రతలకు ఆటంకం కల్గించుట వలన ఇతని పై విజయవాడ సిటీ నందు నగర భహిష్కరణ విధించడమైనది. ప్రస్తుతం ఇతను నగర భహిష్కరణలో ఉన్నాడు ఇంతకు ముందు అనగా 2014 సంవత్సరంలో కూడా ఇతని పై నగర భహిష్కరణ విధించినారు. నగర భహిష్కరణ కాలంలో ఉన్న ఇతను భహిష్కరణ కాలం పూర్తి అయ్యేవరకు విజయవాడ నగరంలోకి ప్రవేశించరాదు.

అదే విధంగా ది. 31.07.2017వ తేదిన నగర భహిష్కరణలో ఉండి. విజయవాడ నగరంలో తిరుగుచున్న నున్న పోలీసుస్టేషన్‌కి చెందిన మరొక రౌడీషీటర్ నేలటూరి కోటేశ్వర రావు అలియాస్ కోటిని కూడా అరెస్టు చేయడం జరిగింది.

అంతే కాకుండా, గడిచిన నాలుగు రోజులలో ప్రత్యేక దాడులు జరిపి గంజాయి అమ్ముచున్న ఎనిమిది మంది వ్యక్తుల పై కేసులు నమోదు చేసి అరెస్టు చేయడమైనది. తద్వారా నున్న పోలీసుస్టేషన్ పరిధిలో గంజాయి అమ్మకాలను కాలను కట్టుబాటు చేయటమైనది.

దీనితో పాటుగా నున్న పోలీసుస్టేషన్ పరిదిలో గంజాయికి అలవాటు పడిన వారిపై మరియు తప్పుడు ప్రవర్తనతో తిరుగుతున్న 19 మంది పై బైండొవర్ కేసులు పెట్టటమైనది.

పోలీసు వారి హెచ్చరిక: చెడు ప్రవర్తన కల్గిన వ్యక్తులు వారి నడవడిక మార్చుకుని సత్ప్రవర్తనతో మెలగకపోతే వారిపై చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకొనబడును.

పోలీసు వారి విజ్ఞప్తి: చెడునడత కల్గిన, బ్లేడ్ బ్యాచ్ మరియు గంజాయి బ్యాచ్ సంబందించిన వారి యొక్క సమాచారంను డైన్ 100కి గాని 9490619463 (నున్న పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ గారికి) గాని, 4Th లయన్ యాప్‌ద్వారా గాని, 0866-2402386 (నున్న పోలీస్‌స్టేషన్‌కు) గాని తెలియజేయగలరు.

ఈ కార్యక్రమంలో లా అండ్ ఆర్డర్ డి.సి.పి-2 శ్రీ కాంతి రాణా టాటా ఐపిఎస్ గారు, నార్త్ జోన్ ఏసిపి శ్రీ శ్రావణి గారు, సిసిఎస్ ఏసిపి శ్రీ వర్మ గారు, ఇన్‌స్పెక్టర్స్, ఎస్ఐలు మరియు సిబ్బంది పాల్గోన్నారు.

---xxx---